ఘనంగా దీపావళి

- వీధివీధినా టపాసుల మోత
- ఆలయాలు, ఇళ్లల్లో లక్ష్మీదేవి పూజలు

దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలు, ఇళ్లల్లో తొలుత లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామునుంచే ఇళ్ల ఎదుట దీపాలు వెలిగించారు. ఇక సాయంత్రం వేళలో చిన్నాపెద్ద తేడా లేకుండా టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంటౌన్: కారుకొండ రామవరంలో దీపాలు వెలిగించిన మహిళలు



ఇల్లెందురూరల్: దీపాలు వెలిగిస్తున్న చిన్నారులు



కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్‌నగర్‌లో కుటుంబం..



జూలూరుపాడు: టపాసులు కాలుస్తున్న చిన్నారులు



కొత్తగూడెంటౌన్: దీపాలు వెలిగిస్తున్న మహిళలు



చుంచుపల్లి: క్రాకర్స్ కాలుస్తున్న బీజేపీ నాయకులు



సుజాతనగర్: టపాసులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

పూజలు నిర్వహించి ప్రచారం షురూ



కొత్తగూడెంఅర్బన్: కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



పాల్వంచ: మాట్లాడుతున్న వనమా అలేఖ్య

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకే దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సోమవారం గడపగడపకు వనమా కార్యక్రమాన్ని 3వ వార్డు పాతూరులోని మహాలక్ష్మమ్మ ఆలయంలో మున్సిపల్ కౌన్సిల్ బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు, కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాహేరాబేగం, కైరపాటి విజయలక్ష్మి, మోరె రూప, వనచార్ల విమల, అజ్మీరా సుజాత, మాదా సత్యవతి, పరమేశ్, నాయకులు మహ్మద్ యూసుఫ్, కూరపాటి సుధాకర్, బాలిశెట్టి సుందర్‌రాజు, రజాక్, కనుకుంట్ల శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

యువత ముఖ్యపాత్ర పోషించాలి..

నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత, బీఆర్‌ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపునకు యువత ముఖ్య పాత్ర పోషించాలని బీఆర్‌ఎస్ నాయకురాలు వనమా అలేఖ్య అన్నారు. ఆదివారం పాత పాల్వంచలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్‌వీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో వనమా శ్రీహర్షిణి, వనమా మనీషా, మధుచంద్, శ్రీను, ఖాజా మొయినుద్దీన్, యశ్వంత్, ప్రవీణ్, అన్వేశ్, శ్రవణ్, పాషా పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడెంఅర్బన్: జనవరి–2024లో జరగనున్న జేఈఈ మెయిన్స్‌కు హాజరయ్యే ముస్లిం విద్యార్థులందరూ ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసుకుంటే 10 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని పేర్కొన్నారు.

జూదరులు అరెస్ట్

సుజాతనగర్: సర్వారం పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు స్థానిక పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.3 వేల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎం.సోమేశ్వర్ తెలిపారు.

నాలుగు తిరస్కరణ

ఇల్లెందు: ఇల్లెందు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పరిశీలనలో నాలుగు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. సోమవారం 11 గంటలకు ఎన్నికల అధికారి జె.కాశయ్య తన కార్యాలయంలో నామినేషన్ల పరిశీలనకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 3 నుంచి 10 వరకు దాఖలైన 34 నామినేషన్లలో నాలుగు తిరస్కరణకు గురికాగా 30 నామినేషన్లు అర్హత సాధించాయి. అందులో ఇస్లావత్ వినోద్, విజయలక్ష్మి, కరపటి గోపాలరావు, రవి గుగులోత్ వేసిన నామినేషన్లను పలు కారణాలు చూపుతూ తిరస్కరించారు.

ఈ దఫా ఎన్నికల్లో కొత్త పార్టీలు !

- సంప్రదాయ ఓటు బ్యాంకుకు గండి పడుతుందా..?
- ఆందోళనలో ప్రధాన పార్టీల అభ్యర్థులు

ఇల్లెందు: మునుపెన్నడూ లేని విధంగా ఇల్లెందు నియోజకవర్గంలో ఈ దఫా బరిలో కొన్ని కొత్త పార్టీలు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు నియోజకవర్గానికి పది దఫాలుగా ఎన్నికలు జరగగా, ఏనాడు కనిపించని పలు నూతన పార్టీల నుంచి ఈసారి నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే, ఇండిపెండెంట్లు, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు కూడా పోటీ కోసం నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, వారు స్వతంత్ర అభ్యర్థులుగా గుర్తు కోసం కాకుండా ఇతర రాష్ట్రాల్లో రిజిస్టర్ అయిన పార్టీల గుర్తు దక్కించుకునేందుకు బీఫాంలు సాధించినట్లు సమాచారం.

ఓటు బ్యాంకుకు గండి పడుతుందా?

గతంలో కాంగ్రెస్, టీడీపీ, టీఆర్‌ఎస్, బీజేపీ, ఎన్డీ, ప్రజాపంథా, ప్రజాప్రతిఘటన, జనశక్తి, సీపీఐ, సీపీఎం, జనతాదళ్ లాంటి పార్టీలు ఇక్కడి నుంచి పోటీలో నిలిచాయి. ఈ దఫా ఎన్నికల్లో నిలిచేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్, బీఎస్‌పీ, సీపీఎం, బహుజన ముక్తి పార్టీ, విద్యార్థుల రాజకీయ పార్టీ, యుగ తులసీ పార్టీ, గోండ్వానా దండకారణ్య పార్టీ, భారత చైతన్య యువజన పార్టీ, ఆబాద్ పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో పాటు ఇండిపెండెంట్‌లు, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. కొత్త పార్టీలు, కొత్త గుర్తులు దర్శనం ఇవ్వబోతున్నాయి. ఇదిలా ఉండగా ఆయా పార్టీలు తమ ఓటు బ్యాంకుకు గండి కొట్టే ప్రమాదం ఉందని భావించి అభ్యర్థులను పోటీ నుంచి విరమింపజేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. అంతేగాక నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు ఓట్లు పోల్ అయ్యే అవకాశాలను బేరీజు వేసుకుంటున్నారు.

అక్కడక్కడా అడ్డగింతలు

నోటిఫికేషన్ ప్రకటించిన నాటి నుంచే కొంత మంది అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారం షురూ చేశారు. అయితే అప్పుడే ఆయా గ్రామాల్లో ప్రచారానికి వచ్చిన సందర్భంగా అడ్డగింత ముప్పుగా మారింది. అంతేగాక పార్టీల ఫిరాయింపులు కూడా జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన పార్టీలకు ఈ ఇబ్బంది తీవ్రంగా ఉంది.

భారీగా పెరిగిన ఓటర్లు..

గత ఎన్నికల్లో ఇల్లెందు నియోజకవర్గంలో 1.90 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. కానీ, ఈ సంఖ్య ఇప్పుడు 2,19,569కు చేరింది. తాజా జాబితా ప్రకారం నియోజకవర్గంలో ఇల్లెందు మండలంలో అత్యధికంగా 78,510 మంది ఓటర్లు ఉన్నారు. ఇక టేకులపల్లిలో 39,965 మంది, బయ్యారం మండలంలో 36,985 మంది, కామేపల్లిలో 34,364 మంది, గార్లలో 29,745 మంది ఉన్నారని ఇటీవల విడుదల చేసిన జాబితా ప్రకారం వెల్లడైంది.

క్లుప్తంగా

కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే భవిష్యత్

జూలూరుపాడు: కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే మంచి భవిష్యత్ ఉంటుందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు. మహిళలు మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాందాస్‌నాయక్ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీమ్‌ల గురించి ప్రజలకు వివరించారు. వినోభానగర్ నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రచారం వీరభద్రాపురం, సూరారం, గుండెపుడి, రామచంద్రాపురం, నల్లబండబోడు, గంగారంతండా, గాంధీనగర్, అనంతారం, మొద్దులగూడెం, శంభునిగూడెం, కాకర్ల, దుబ్బతండా, గురువాగుతండా, వాగొడ్డుతండా, మాచినేనిపేట వరకు కొనసాగింది. ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. గుండెపుడి గ్రామంలో వైస్ ఎంపీపీ గాదె నిర్మల దంపతులు, సర్పంచ్ బానోత్ నరసింహారావుతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యాక్రమాల్లో పోట్ల నాగేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, లేళ్ల వెంకటరెడ్డి, కొమ్మినేని పాండురంగారావు, కల్యాణపు నరేశ్, మాలోత్ మంగీలాల్‌నాయక్, బొడ్డు కృష్ణయ్య, కాశ్లూరు వెంకటేశ్వరరావు, దుద్దుకూరి మధుసూదన్‌రావు, సుమంత్, రామిశెట్టి రాంబాబు, గుగులోత్ రాందాస్ పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం

జూలూరుపాడు: వైరా నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వినోభానగర్, సూరారం, గుండెపుడి, నల్లబండబోడు, గాంధీనగర్, శంభునిగూడెం, కాకర్ల, మాచినేనిపేట తదితర గ్రామాల్లో ప్రచారం చేసిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే తనను గెలిపించాలని కోరారు. నాయకులు కాసాని ఐలయ్య, యాసా నరేశ్, వల్లమల్ల చందర్‌రావు, బానోత్ మధు, లకావత్ శ్రీను, గార్లపాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందులో గుమ్మడి అనురాధ..

ఇల్లెందురూరల్: రాజకీయాలకు అతీతంగా స్వతంత్ర్య అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చానని, ఆదరించి ఎన్నికల్లో గెలిపించాలని స్వతంత్ర్య అభ్యర్థి గుమ్మడి అనురాధ కోరారు. మండలంలోని మాణిక్యారం, కొమరారం గ్రామాల్లో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ.. వ్యక్తిగత స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వెంపర్లాడే అభ్యర్థులను, డబ్బు అహంకారంతో బెదిరింపులకు పాల్పడే అభివృద్ధి నిరోధకులను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయిని రాజు, బుర్ర వెంకన్న పాల్గొన్నారు.

సుజాతనగర్‌లో లక్కినేని..

సుజాతనగర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ–జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థి లక్కినేని సురేందర్‌రావు నాయకులగూడెం గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎడ్లపల్లి శ్రీనివాస్, దర్శనపు శ్రీనివాస్, లక్కినేని సాయి, భూక్యా రాజేశ్‌నాయక్, నాగేశ్వరరావు, రవీందర్, నాగరాజు, బూరుగు విజయబాబు పాల్గొన్నారు.

అన్ని స్థానాల్లోనూ మాదే విజయం

పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి, పక్కన కూనంనేని

చుంచుపల్లి/కొత్తగూడెం రూరల్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది అసెంబ్లీ స్థానాలను గెలిపించుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడం ఖాయమని, ఇందుకోసం పార్టీ శ్రేణులు మరింత కష్టపడాలని కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని విద్యానగర్‌కాలనీలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్, సీపీఐ శ్రేణుల సమావేశంలో వారు మాట్లాడారు. కేసీఆర్ పాలనతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనకోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇదే మాదిరి ఉమ్మడి ఖమ్మంలో కూడా సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, నూకల రంగారావు, వెంకన్న, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, జలీల్, శంకర్‌నాయక్, ఆంతోటి పాల్, భాగం హేమంతరావు, సాబీర్‌పాషా, అయోధ్య, బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం పాల్గొన్నారు.

కూనంనేని గెలుపుతో అభివృద్ధి

పాల్వంచ/సుజాతనగర్: కాంగ్రెస్, టీజేఎస్ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేశ్, టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు అన్నారు. సోమవారం రమేశ్ పాల్వంచలో, సీతారాములు సర్వారంలో మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో కిశోర్, ప్రసాద్, గిరి ప్రసాద్, మల్లయ్య, రామునాయక్, హనుమంత్, సతీశ్, రాములు, సాబీరాపాషా, బాదావత్ శారద, కరీంపాషా, దస్రు, హతీరాం, బద్రంగి నాయక్, రమేశ్ పాల్గొన్నారు.

ఐదుగురు ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరిక



ఎంపీటీసీ సభ్యులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టేకులపల్లి: బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మండలంలోని కొప్పురాయి, కోయగూడెం, గంగారం, గొల్లపల్లి, తడికలపూడి ఎంపీటీసీ సభ్యులు చింత శాంతకుమారి, జాల సంధ్య, భట్టు శైలజ, వాంకుడోత్ ధనలక్ష్మి, బానోత్ మౌనికతో పాటు జాల మురళి, భట్టు శివ, బానోత్ శంకర్, వాంకుడోత్ తారాసింగ్.. కోరం కనకయ్య, పూనెం సురేందర్ నేతృత్వంలో ఖమ్మంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పొంగులేటి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, ఎంపీపీ భూక్య రాధ, ఆమె భర్త భూక్య సైదులునాయక్, దాసుతండా, కిష్టారం ఎంపీటీసీ సభ్యులు భూక్య బాలకృష్ణ, పూనెం స్వప్న ఈ నెల 11న టేకులపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే హరిప్రియపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఆడబిడ్డను ఆదరించి గెలిపించాలి..



టేకులపల్లి: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లెందు: మాట్లాడుతున్న హరిప్రియ, పక్కన వెంకట్‌గౌడ్, రమ

టేకులపల్లి: రూ.కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశానని, ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మీ ఇంటి ఆడబిడ్డనై అయిన తనను గెలిపించి ఆశీర్వదించాలని ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ కోరారు. ఆదివారం మండలంలోని రామచంద్రునిపేట, బోడు, మొక్కంపాడు, ఎర్రాయిగూడెం, పెట్రాంచెలక, బద్దుతండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. అభివృద్ధిని చూసి ఓటువేయాలని కోరారు. అనంతరం పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి హరిప్రియ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా పెట్రాంచెలకస్టేజీకి హరిప్రియ బృందం, వాహనాలు రావడంతో స్థానికులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. బొమ్మెర వరప్రసాద్, బోడ బాలు, చీమల సత్యనారాయణ, దళపతి శ్రీనివాస్ రాజు, కంభంపాటి చంద్రశేఖర్, శివకృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపు తథ్యం..

ఇల్లెందు: బీఆర్‌ఎస్‌లోకి మడత వెంకట్‌గౌడ్, రమా దంపతులు రావడంతో ఇక తన గెలుపు తథ్యమని బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ పేర్కొన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని సీతారామా ఏరియా పరిధిలోని ఏక్తా భవన్‌కు విచ్చేసిన హరిప్రియను మడత దంపతులు ఆహ్వానించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ.. బలమైన నాయకత్వ లక్షణాలు కలిగిన మడత వెంకట్‌గౌడ్ – రమా దంపతులు బీఆర్‌ఎస్‌లోకి రావడం ఎంతో హర్షణీయమని, ఇటీవల కొందరు పార్టీకి వెన్నుపోటు పొడిచారని తెలిపారు. ఇప్పటికే పట్టణంతో పాటు పల్లెలు, మండలాలు బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే రైతు రాజ్యం సాధ్యం



ఇల్లెందు: సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి కనకయ్య, పక్కన నాయకులు



గార్ల : పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పుతున్న కనకయ్య

ఇల్లెందు/టేకులపల్లి: రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య తెలిపారు. టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముందే హామీ ఇచ్చినట్లు ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరుతామని స్పష్టం చేశారు. కాగా, ఉచిత విద్యుత్ విషయంలో బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రకటనలను నమ్మొద్దని కోరారు. సుపరిపాలన కోసం ప్రతీఒక్కరు చేయి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కాగా, ఇల్లెందులో జరిగిన సమావేశంలో వైఎస్సార్ టీపీ నాయకురాలు బానోతు సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోవద్దనే భావనతోనే తమ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఈ ఎన్నికల్లో పోటీ చేయొద్దని నిర్ణయించారని తెలిపారు. ఈమేరకు కాంగ్రెస్‌కు అభ్యర్థి కోరం కనకయ్య విజయానికి పాటుపడతామని చెప్పారు. ఈసమావేశంలో దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డానియేల్, సైదులు, కున్సోత్ రాము, వీరబాబు, శివ, మేకల రాజేశ్, భాను, సత్తిరెడ్డి, కోటయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

బయ్యారం/గార్ల: ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలని ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య పిలుపునిచ్చారు. బయ్యారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. ఈసందర్భంగా కనయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాటలను ప్రజలను నమ్మే స్థితిలో లేరని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఇక గార్ల మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఆదాయ పన్ను శాఖ అధికారి గంగావత్ రాంసింగ్ తన అనుచరులతో కలిసి కనకయ్య సమక్షాన కాంగ్రెస్‌లో చేరారు. తొలుత పలు గ్రామాల్లో కనకయ్య రోడ్‌షో ద్వారా ప్రచారం నిర్వహించారు. పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ శోభ, వార్డు సభ్యులు గాజుల శ్రీను, హరిప్రసాద్, కవిత ఉండగా, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మితోపాటు వడ్లమూడి దుర్గాప్రసాద్, అజ్మీరా బన్సీలాల్, వెంకట్‌లాల్, రామారావు పాల్గొన్నారు.

జలగం వర్గంలో చేరిన సర్పంచ్‌లు



వెంకట్రావ్ సమక్షంలో చేరిన సర్పంచ్‌లు

పాల్వంచ: మండలంలోని ఎనిమిది మంది సర్పంచ్‌లు, పలువురు ప్రజా ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే, కొత్తగూడెం ఆల్ ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావ్ వర్గంలో చేరారు. సోమవారం మండలంలోని లక్ష్మీదేవిపల్లి (ఎస్) పంచాయతీలో డాక్టర్ బీఎస్.రావు గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు చేరారు. లక్ష్మీదేవిపల్లి, కేశవాపురం, సోములగూడెం, సూరారం, రంగాపురం, తోగ్గూడెం, బసవతారకకాలనీ, బిక్కుతండా సర్పంచ్‌లు భూక్యా విజయ్‌కుమార్, బానోతు బాలు, ముక్తి సక్కుబాయ్, భూక్యా రవీందర్, మాలోతు హరి, బాదావత్ శాంతి, జర్పుల కాశమ్మ, అమర్ సింగ్‌తో పాటు నాయకులు కొడుపుగంటి శ్రీను, బానోతు రాము, భూక్యా లీలా, దావ్లా, నర్సమ్మ, అశోక్, ఇందిరా, పవిత్ర, కావ్య, గోగు లక్ష్మణ్, బాలినేని లక్ష్మయ్య, గుగులోతు రాంబాబు, లింగంపల్లి పెద్దబ్బాయి, లక్ష్మీనర్సు, బాలకృష్ణ, మంగీలాల్, కిషన్, చిన్నా, బాలినేని వీరయ్య తదితరులు చేరారు. ఈ సందర్భంగా జలగం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భువనసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మద్దుల వీరమోహన్‌రావు, కోడి బాలశౌరి, చాప వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో పేదల గళం వినిపించాలి

ఇల్లెందు: అసెంబ్లీలో పేదల సమస్యలపై చర్చ జరగాలంటే సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు పోతినేని సుదర్శన్‌రావు కోరారు. ఇల్లెందు సీపీఎం కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ప్రజాఉద్యమాల్లో పని చేస్తున్న కృష్ణను సీపీఎం అభ్యర్థిగా ప్రకటించినందున అన్ని వర్గాల ప్రజలు ఆయనను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం అభ్యర్థి కృష్ణ మాట్లాడగా నాయకులు అన్నవరపు కనకయ్య, ఎస్.శ్రీనివాస్, నున్నా నాగేశ్వరరావు, ఎస్.రాజారావు, మండా రాజన్న, నబీ, ఆలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.